క్లుప్తంగా

జానపద గీతం విడుదల



బాలభవన్ చిన్నారులతో కలిసి జానపద గీతాన్ని విడుదల చేస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

చీపురుపల్లి: పట్టణంలోని జవహర్ బాలభవన్ డైరెక్టర్ డాక్టర్ సుంకర రమేష్ నేతృత్వంలో చిత్రీకరించిన 'బూరె బుగ్గల రమణమ్మ' అనే జానపద గీతాన్ని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పట్టణంలోని తన నివాసంలో ఆదివారం విడుదల చేశారు. జానపద గీతం నటీనటులు శ్రావణి, గోవింద్‌తో పాటు నృత్య దర్శకుడు తారకరామారావు, హర్షిత, కెమరామన్ విజయ్‌ను ఎంపీ అభినందించా రు. గతంలో కూడా బాలభవన్ విద్యార్థులు ఖండాంతరాలకు వెళ్లి నృత్య ప్రదర్శనలో రాష్ట్రానికి మంచి పేరు తీసుకొచ్చారని అన్నారు. విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే సంగీతం, నృత్యం, చిత్రలేఖనం వంటి ఎన్నో మంచి అంశాల్లో తర్ఫీదునిచ్చి పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు బాలభవన్ కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయని చెప్పారు.

బీటీ రోడ్లు ప్రారంభం



బీటీ రోడ్ల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి బొత్స

మెరకముడిదాం: మండలంలోని గర్భాం-గరివిడి ప్రధాన రహదారి నుంచి గర్భాం మంచినీటి కోనేరు వరకు, అలాగే గర్భాం కోనేరు నుంచి చినమంత్రిపేట గ్రామం వరకు రూ.1.90 కోట్లతో నిర్మించిన రెండు తారు రోడ్లను మంత్రి బొత్స సత్యనారాయణ ఆదివారం ప్రారంభించారు. జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి, నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, స్థానిక సర్పంచ్ గాబ్రియల్, పీఆర్ డీఈ రమణమూర్తి, ఏఈ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ కార్యవర్గ సమావేశం



సభ్యులకు వెండి డాలర్లు అందజేస్తున్న క్లబ్ గవర్నర్ సాంబమూర్తి

శృంగవరపుకోట: సంతగవిరమ్మపేట గ్రామంలోని ధరణేశ్వరస్వామి ఆలయంలో సీతంపేట వాసవీక్లబ్ కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. క్లబ్ నిర్వహించిన సేవా కార్యక్ర మాలు, భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించారు. సేవా కార్యక్రమాల్లో వైద్యారోగ్య కార్యక్రమాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని తీర్మానించారు. అనంతరం సభ్యులకు క్లబ్ అధ్యక్షుడు కుసుమంచి నానాజీ, జిల్లా గవర్నర్ ఆత్మకూరి సాంబమూర్తి వాసవీ మాత వెండి డాలర్లను పంపిణీ చేశారు. సంఘ ప్రతినిధులు పి.రాజు, పి.శ్రీను, హరి, సర్వదేముళ్లు, తదితరులు పాల్గొన్నారు.

పశువులన్నింటికీ బీమా చేయించాలి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీపీ కృష్ణవేణి

మెరకముడిదాం: మండలంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది తగిన సంఖ్యలో పాడి పశువులకు బీమా చేయడం లేదని, పశువుల న్నింటికీ బీమా చేయించాలని మండల ప్రజాప్రతినిధులు పశువైద్యాధికారి చందక హైమావతిని కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు.శాఖల వారీగా సమస్యలు, ప్రగతిపై అధికారులతో ఎంపీపీ సమీక్షించారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని ఏఓ శ్రావణి తేజను ఆదేశించారు. వైస్ ఎంపీపీలు టి.హరిబాబు, కందుల పార్వతి, ఎంపీడీఓ ఎం.పావని, నాయకులు తాడ్డి వేణుగోపాలరా వు, కోట్ల విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజ్ఞా వికాస పరీక్ష



ఎస్.కోటలో పరీక్ష పత్రాన్ని విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు

శృంగవరపుకోట/జామి/ కొత్తవలస: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్.కోట,జామి, కొత్తవలస మండలాల్లోని పదోతరగతి విద్యార్థులకు ప్రజ్ఞా వికాస పరీక్షలను ఆదివారం నిర్వహించారు. ఆయా మండల కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు విశేష స్పందన లభించింది. వందల సంఖ్యలో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.రామ్మోహన్‌రావు, యూటీఎఫ్ జిల్లా నాయకుడు జి.వెంకటరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.హర్ష తదితరులు పరీక్షల పేపర్లను విడుదల చేశారు.ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట

- మాట నిలబెట్టుకోవడంలో తండ్రికి తగ్గ తనయుడు సీఎం జగన్
- దేశానికే ఆదర్శంగా సంక్షేమం
- ఆసరా సంబరాల్లో మంత్రి బొత్స సత్యనారాయణ



డ్వాక్రా సంఘాల మహిళలకు ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

మెరకముడిదాం: మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో అధికశాతం మహిళలకే వర్తించేలా చేశారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనా రాయణ అన్నారు. మండలంలోని గర్భాం గ్రామ సమీపంలో ఆదివారం నిర్వహించిన మండలస్థాయి వైఎస్సార్ ఆసరా నాలుగోవిడత సంబరాలకు మంత్రి బొత్సతో పాటు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అతిథులుగా హాజరయ్యారు. మంత్రి బొత్స మాట్లాడుతూ సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాలను దేశంలోని ఇతర రాష్ట్రప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు. ఇక్కడి పథకాలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆకట్టుకున్నాయని, కేంద్ర బృందాన్ని రాష్ట్రానికి పంపించి పథకాలపై పూర్తిగా అధ్యయనం చేయిస్తున్నారని స్పష్టం చేశారు. 2019 ఎన్నికల సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారని అన్నారు. డ్వాక్రా సంఘాలకు నాలుగు విడతల్లో రుణమాఫీ డబ్బులను అందజేశారని పేర్కొన్నారు.మెరకముడిదాం మండలానికి చెందిన 1,289 డ్వాక్రా సంఘాల్లోని 13,902 మంది మహిళల ఖాతాల్లో నాలుగు విడతల్లో రూ.41.58 కోట్లు జమచేశామని చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మాట ఇస్తే ఎంత కష్టం వచ్చినా మడమ తిప్పేవారు కాదని, ఇచ్చినమాట నిలబెట్టుకోవడంలో సీఎం జగన్ ఆయన బాటలోనే నడుస్తూ తండ్రికి మించిన తనయుడిగా పేరు సంపాదించుకున్నారన్నారు. నాడు-నేడులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిది ద్దామని, ఇంగ్లిష్ మీడియం అమలు చేస్తున్నా మని, విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, యూనిఫాం, నాణ్యమైన భోజనం అందిస్తున్నామని చెప్పారు. జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ట్రైనీ కలెక్టర్ త్రివినాగ్, డీఆర్డీఏ పీడీ కల్యాణచక్రవర్తి, ఎంపీపీ తాడ్డికృష్ణవేణి, వైస్ ఎంపీపీలు టి.హరిబాబు, కందులపార్వతి, స్థానిక సర్పంచ్ గాబ్రియల్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.వి.సూర్యనారాయణరాజు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, బూర్లె నరేష్‌కుమార్, సత్తారు జగన్‌మోహన్‌రావు, తాడ్డి చంద్రశేఖర్, సత్తారు శ్రీనివాసరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అన్ని విధాలా అభివృద్ధి చేశాం..



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి సీఎం జగన్ సమప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో మెరకముడిదాం మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రతీ గ్రామానికి తాగునీరు అందించామని, అలాగే మండలంలో మారుమూల గ్రామాలకు సైతం తారురోడ్లు నిర్మించామన్నారు. అర్హులందరికీ పథకాలు అందించా మని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని, ప్రజలంతా ఆయన్ని ఆశీర్వదించాలని కోరారు.

ఆర్థికంగా బలోపేతం చేశాం..



మాట్లాడుతున్న ఎంపీ చంద్రశేఖర్

ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా, చేయూత, జగనన్న తోడు తదితర పథకాల ద్వారా మహిళలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థికంగా బలోపేతం చేశారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో దోపిడీ జరిగిందే తప్ప పేదలకు ఎలాంటి మేలు జరగలేదని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా పారదర్శకంగా పథకాలు అందుతున్నాయని, పేదల ఆర్థిక స్థితి మెరుగుపడిందన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు గ్రామాల్లోనే అందుతున్నాయన్నారు. సంక్షేమ, పారదర్శక పాలన కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా కొనసాగాలని, రానున్న ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు.



ఆసరా సంబరాలకు హాజరైన మహిళలు

పేదలకు ఆర్థిక భరోసా



లబ్ధిదారులకు ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



సంబరాలకు హాజరైన మహిళలు

బొండపల్లి: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాల ద్వారా మహిళలు, పేదలకు ఆర్థిక భరోసా దక్కిందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలస్థాయి వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలను స్థానిక భువి లేఅవుట్‌లో ఆదివారం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడు తూ ఆసరా పథకంలో భాగంగా మండలంలోని 1,138 డ్వాక్రా సంఘాల్లోని 11,942 మంది మహిళల ఖాతాల్లో నాలుగు విడతల్లో రూ.30.84 కోట్లు జమ చేశామని చెప్పారు. ఎన్నికల హామీలను సీఎం జగన్ శతశాతం అమలు చేశారని అన్నారు. టీడీపీ నాయకుల మాటలను, ఎల్లో మీడియా దుష్ప్రచారాన్ని నమ్మవద్దని హితవు పలికారు. రానున్న ఎన్నికలు పేదల పక్షాన ఉన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, పెత్తందారుల పక్షాన ఉన్న చంద్రబాబుకు మధ్య జరగనున్నాయని, పేదల అభ్యున్నతికి పాటుపడుతున్న జగన్ పక్షాన నిలబడతారో, పెత్తందారులు, దోపిడిదారుల పక్షాన ఉన్న చంద్రబాబు పక్షాన నిలబడతారో ప్రజలే తేల్చుకోవాలని సూచించారు.నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికీ కుళాయిల ద్వారా తాగునీటి అందించే జలజీవన్ మిషన్ పనులకు రూ.90 కోట్లతో టెండర్లు పూర్తయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలు నాయుడు, వెలుగు ఏపీడీ కె.సావిత్రి, ఎంపీడీఓ ఎస్.హరిహరరావు, వెలుగు ఏపీఎం కె.సులోచనాదేవి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభూజీరాజు, పార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శి గొట్టిముక్కల శివరామరాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఈదుబిల్లి కృష్ణ వైస్ ఎంపీపీలు జి.ఈశ్వరరావు, మీసాల సరోజిని, గొట్లాం, రాచకిండాం పీఏసీఎస్‌ల చైర్మన్‌లు మహంతి రమణ,జి.సతీష్, మండల జేసీఎస్ కన్వీనర్ పల్లి రఘు,వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడు బోడసింగి జగదీశ్వరరావు, నాయకులు రొంగళి పోతన్న, మయూరి అప్పలనాయుడు, మీసాల తులసీరాం పాల్గొన్నారు.

పేదలే స్టార్ క్యాంపెయినర్లు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సురేష్‌బాబు

ఎన్నికల్లో చంద్రబాబునాయుడికి ఆయన దత్తపుత్రుడు పవన్ కల్యాణ్, పచ్చ మీడియా స్టార్ క్యాంపెయినర్లు అయితే, సీఎం జగన్‌కు పథకాల ద్వారా లబ్ధిపొందిన పేదలు, మహిళలే స్టార్ క్యాంపెయినర్లు అని ఎమ్మెల్సీ పి.సురేష్‌బాబు అన్నారు. పేదల సంక్షేమ పరమావధిగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని, ఆయన్ని ఆశీర్వదించాలని కోరారు.

అండగా నిలిచాం... ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



ఆసరా లబ్ధిదారులకు నమూనా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



ఆసరా సంబరాలకు హాజరైన మహిళలు

కొత్తవలస: అన్ని వర్గాల్లోని పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేసి, వారికి ఆర్థికంగా అండగా నిలిచారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో మండలస్థాయి వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలను ఆదివారం నిర్వహించారు.ఈసందర్భంగా ఏర్పా టు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తి అని అన్నారు. డ్వాక్రా సంఘాలకు బ్యాంకుల్లో ఉన్న అప్పును నాలుగు విడతల్లో చెల్లిస్తామని 2019 ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేత హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఆ హామీని వైఎస్సార్ ఆసరా పథకం పేరిట శతశాతం అమలు చేశారని చెప్పారు. ఆసరా పథకంలో భాగంగా ఎస్.కోట నియోజకవర్గంలోని 5,931 డ్వాక్రా సంఘాల్లోని 66,228 మంది సభ్యుల ఖాతాలకు నాలుగు విడతల్లో రూ.155.72 కోట్లను ప్రభుత్వం జమ చేసిందని చెప్పారు. 2014 ఎన్నికల సమయంలో డ్వాక్రా సంఘాలకు సంపూర్ణ రుణమాఫీ చేస్తానని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక రూపాయి కూడా మాఫీ చేయకుండా మహిళలను మోసం చేశారని గుర్తు చేశారు. ఎన్నికల సమయం దగ్గరపడడంతో టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి మాయమాటలు చెబుతారని, బూటకపు హామీలు ఇస్తారని, వారి మాటలను నమ్మవద్దని సూచించారు. పేదవారికి పథకాల ద్వారా సహాయం చేసేందుకు పార్టీలతో సంబంధం లేదని, అర్హతే ప్రామాణిక మన్నది సీఎం జగన్ సిద్ధాంతమన్నారు. అర్హులందరికీ పథకాలు అందించామన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తున్న సీఎం జగన్‌కు ప్రతీ అక్కచెల్లమ్మ అండగా ఉండాలని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ వేచలపు చిన్నరామునాయుడు, కొత్తవలస మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, వెలుగు ఏపీ ఆదయ్య, ఏపీఎంలు రంభ అనురాధ, శ్రీనివాసరావు,రొంగళి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, మండల జేసీఎస్ కన్వీనర్ బొంతల వెంకటరావు, సర్పంచ్‌లు మచ్చ ఎర్రారామస్వామి, విరోతి కొండలరావు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులునాయుడు

చీపురుపల్లి: ఉపాధ్యాయుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ నిరంతరం కృషి చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి రవీంద్ర నాయుడు అధ్యక్షతన జిల్లా తృతీయ కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా శాఖ నివేదికను ఆ సంఘం ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాస్ సమర్పించారు. మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించేందు కు పీఆర్టీయూ ముందుంటుందన్నారు. గతంలో ఎన్నో అపరిష్కృత సమస్యలను పరిష్కరించామని చెప్పారు. తాజాగా విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో వెలువరించిన ఉద్యోగాల సంఖ్యను పెంచాలన్నారు. అలాగే రెండేళ్ల అప్రెంటీస్‌ను రద్దు చేయాలని కోరారు. పీఆర్సీ, ఐఆర్ ప్రకటించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి రవీంద్రనాయుడు, జిల్లా గౌరవ అధ్యక్షుడు భైరి అప్పారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రావాడ రాంబాబు, ప్రతినిధులు ఆల్తి రాంబాబు, వోలే టి తవిటినాయుడు, కాగాన విజయ్, మురళీకృష్ణ, కేశవరావు, గంగుపల్లి సత్యం, బంకపల్లి శివప్రసాద్, రౌతు రాము పాల్గొన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించండి



మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి

గంట్యాడ: గ్రామాల్లో సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ పీరుబండి హైమావతి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. పలు శాఖల ప్రగతి, సమస్యలపై సమీక్ష నిర్వహించారు. డీపట్టా భూముల విక్రయించుకునే హక్కును కొన్ని గ్రామాల్లో లబ్ధిదారులకు ఇంకా కల్పించలేదని మదనాపురం సర్పంచ్ అప్పారావు తహసీల్దార్ నీలకంటేశ్వరరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. కొన్ని గ్రామాల్లో ఈప్రక్రియ పూర్తయిందని, కొన్ని చోట్ల పెండింగ్ ఉందని, ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తహసీల్దార్ చెప్పారు. గ్రామాల్లో పలు సమస్యలను ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చారు.ఎంపీడీఓ వై.భవాని, ఇరిగేషన్ ఏఈ తమ్మినాయుడు, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక,సంక్షేమ పాలన

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో మంత్రి బొత్స



పేరిపిలో వెల్త్ వెల్‌నెస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ



డీకేటీ పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి బొత్స

చీపురుపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పారదర్శక, సంక్షేమ పాలన సాగుతోందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మండలంలోని పేరిపి గ్రామంలో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, హెల్త్ వెస్ కేంద్రాల భవనాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు గ్రామాల్లోనే అందుతున్నాయన్నారు. ప్రజాసంక్షేమమే పరమావధిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, తాను గతంలో కూడా రెండుసార్లు మంత్రిగా పనిచేశాన ని కానీ పరిపాలన విషయంలో ఈ ఐదేళ్లలో ఉన్నంత సంతృప్తి గతంలో లేదని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారులు ఎవరికైనా లంచాలు ఇస్తున్నారా చెప్పాలంటూ ప్రజలను ప్రశ్నించారు. మాలో ఎవరికై నా ఒక్క రూపాయి లంచం ఇస్తే మమ్మల్ని ఆదరించొద్దన్నారు. గతంలో ఉన్న పాలకులు ఇలా గ్రామం మధ్యలోకి వచ్చి ఎక్కడైనా అవినీతి జరిగిందా అని అడిగే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అప్పులు చేసేస్తోందని కొన్ని టీవీ చానెళ్లు, ప్రతిపక్ష పార్టీలు ప్రచారం చేస్తున్నాయని, తాము చేసిన అప్పులన్నీ ప్రజా సంక్షేమం కోసమే ఉపయోగించి పేదరికాన్ని తరిమికొట్టామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో ఏం చేశారో ఆ టీవీ చానెళ్లు, ప్రతిపక్ష నాయకులు చెప్పాలని ప్రశ్నించారు.

డీకేటీ పట్టాల పంపిణీ

మండలంలోని పేరిపి గ్రామంలో 19 మంది పేదలకు డీకేటీ పట్టాలను మంత్రి బొత్స సత్యనారాయణ పంపిణీ చేశారు. గ్రామంలో 19 మంది పేదలు చాలా కాలంగా సాగు చేసుకుంటున్న 6.76 ఎకరాల భూమిపై ప్రభుత్వం వారికి హక్కులు కల్పిస్తూ పట్టాలను అందజేసింది. జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ఆర్డీఓ బి.శాంతి, తహసీల్దార్ ఎస్.ప్రసాదరావు, ఎంపీడీఓ డి.శ్వేత, ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, గ్రామ సర్పంచ్ కోరాడ పృథ్వీ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కోరాడ నారాయణరావు, ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్ధనరావు, నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, కరిమజ్జి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలని వినతి

చీపురుపల్లి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో గొప్ప మనస్సుతో తమకు ఉద్యోగ అవకాశం కల్పించారని, తమను రెగ్యులర్ చేయాలని 1998 డీఎస్సీ(ఎంటీఎస్) ఉపాధ్యాయుల అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి బొత్స సత్యనారాయణను కోరారు. పేరిపి గ్రామంలో మంత్రి బొత్సను అసోసియేషన్ ప్రతినిధులు టి.రామారావు, ఎల్వి.రమణ రావు,పి. లక్ష్మణరావు, ఎం.అప్పలరాజు, వెంకటరావు, సన్యాసిరావు ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1998లో డీఎస్సీ అర్హత సాధించినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో తమకు అన్యాయం జరిగిందని, సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 4,072 మందికి ఉద్యోగ అవకా శాలు కల్పించి ఆదుకున్నారని తెలిపారు. తమలో చాలా మంది ఆరు నెలలు కూడా విధులు నిర్వహించకుండానే ఉద్యోగ విరమణ పొందుతున్నారని, అందుకే తమను రెగ్యులర్ చేసి ఆదుకోవాలని కోరారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

గజపతినగరం: క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఏరియా ఆస్పత్రి వైద్యాధికారి అరుణకుమారి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. క్యాన్సర్ రకాలు, వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, తదితర అంశాలను వైద్యాధికారి వివరించారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైస్‌ప్రిన్సిపాల్ పద్మలత,ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్‌మాధవరావు, ఎన్ఎస్ఎస్ పీఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



వృద్ధుడు రామ్మూర్తికి పింఛన్‌అందజేస్తున్న వలంటీర్ నారాయణరావు

గుర్ల: మండలంలోని భూపాలపురం గ్రామానికి చెందిన వృద్ధుడు మంత్రి రామ్మూర్తి అనారోగ్యంతో సాలురులోని లెప్రసీ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. గ్రామ వలంటీర్ సుంకరి నారాయణరావు ఆదివారం సాలురూలోని ఆస్పత్రికి వెళ్లి ఫిబ్రవరి నెలకు సంబంధించిన పింఛన్‌ను రామ్మూర్తికి అందజేశారు.

నేడు ప్రజావేదిక

లక్కవరపుకోట: మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేసిన ఉపాధి హామీ పథకం పనులపై ఆడిట్ సిబ్బంది ఇటీవల సోషల్ ఆడిట్ పూర్తి చేశారు. సంబంధిత నివేదికలపై స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.రూపేష్ ఆదివారం తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది హాజరు కావాలని కోరారు.